## క్లుప్తంగా

### సిమెంట్ రోడ్లు నాణ్యతగా నిర్మించాలి



సీసీరోడ్డు నాణ్యతను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్

రామాయంపేట(మెదక్): మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణాన్ని నాణ్యతగా నిర్మించాలని పట్టణ మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్ సూచించారు. శనివారం ఆయన మున్సిపాలిటీ పరిధిలోని గుల్పర్తి గ్రామంలో నిర్మాణం కొనసాగుతున్న సీసీరోడ్లు, మురుగు కాల్వలను పరిశీలించారు. నాసిరకం పనులు కొనసాగితే చర్యలు తీసుకుంటామని చైర్మన్ హెచ్చరించారు. ఆయనవెంట స్థానిక సహకార సంఘం చైర్మన్ బాదె చంద్రం, మున్సిపల్ కౌన్సిలర్ మల్యాల కవిత తదితరులు పాల్గొన్నారు.

### పైప్‌లైన్‌కు మరమ్మతులు



మరమ్మతులు చేయిస్తున్న మున్సిపల్ కమిషనర్

నర్సాపూర్: పట్టణంలో పైప్‌లైన్ ధ్వంసమై తాగు నీరు వృథాగా పోతున్న విషయాన్ని పైప్‌లైన్ లీకేజీకి మరమ్మతులు చేయాలి అనే శీర్షికతో 'సాక్షి'లో శనివారం కథనం ప్రచురితమైంది. దీంతో మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్ స్పందించారు. ఆయన తమ సిబ్బందితో 11వార్డులోకి శనివారం వెళ్లి పైప్‌లైన్‌కు మరమ్మతులు చేయించి నీటి వృథాను అరికట్టారు. 'సాక్షి'లో కథనం రాగానే అధికారులు స్పందించి, మరమ్మతులు చేయడంపై కాలనీవాసులు 'సాక్షి'కి ధన్యవాదాలు తెలిపారు.

### పేదలకు సీఎంఆర్ఎఫ్ వరం



చెక్కులు అందిస్తున్న సునీతారెడ్డి

నర్సాపూర్: సీఎంఆర్ఎఫ్ పేదలకు వరమని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి అన్నారు. ఆమె శనివారం స్థానిక తన నివాసంలో పలువురు సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. శివ్వంపేట, హత్నూర మండలాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు ఆమె చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, నర్సింహ్మారెడ్డి, సత్యం గౌడ్, లాయక్, లలిత పాల్గొన్నారు.

### విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ



పరీక్ష సామగ్రి పంపిణీ చేస్తున్న దృశ్యం

రామాయంపేట(మెదక్): మండలంలోని ఝాన్సిలింగాపూర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం గ్రామ యువజన సంఘాల ప్రతినిధి రవితేజ పరీక్షా సామగ్రి, ప్యాడ్లు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వెంకటేశం, ఉపాధ్యాయులు సుదర్శన్, నాగేశ్వర్‌రావు, యువజన సంఘం ప్రతినిధులు ప్రదీప్, మహేశ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

### సన్మానం



మహిళా సిబ్బందిని సన్మానిస్తున్న దేవేందర్‌రెడ్డి

మెదక్‌జోన్: అంతర్జాతీయ మహిళా వారోత్సవాల సందర్భంగా శనివారం మెదక్‌లోని మాతా, శిశు ఆస్పత్రిలో మహిళా డాక్టర్లు, నర్సులను ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, వైద్యులు డాక్టర్ శివదయాల్, తదితరులు పాల్గొన్నారు.

### ఎల్ఈడీ లైట్లు అందజేత

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని చెండి గ్రామానికి చెందిన క్రీడాకారులకు ఎంపీపీ కల్లూరి హరికృష్ణ ఎల్ఈడీ లైట్లు శనివారం అందజేశారు. అనంతరం రాత్రి వేళల్లో ఆటలు ఆడుకునేందుకు ఎల్ఈడీ లైట్లు అందజేసిన ఎంపీపీకి క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు.

# భవన నిర్మాణం.. ఆలస్యం

- డైరెక్టర్ల సంతకం లేక ప్రారంభం కాని పనులు
- ఇదీ.. అల్లాదుర్గం పీఏసీఎస్ భవన నిర్మాణ పరిస్థితి



అల్లాదుర్గం పీఏసీఎస్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అందోల్ ఎమ్మెల్యే (ఫైల్)

అల్లాదుర్గం(మెదక్): పక్కా భవన నిర్మాణం కోసం పుష్కలంగా నిధులు ఉన్నా.. వాటిని ఖర్చు చేసేందుకు సభ్యులు సహకరించకపోవడంతో పనులు ముందుకు సాగడంలేదు. అల్లాదుర్గం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం డైరెక్టర్లు కలిసి రాకపోవడంతో నిధులు ఖర్చు చేసేందుకు అధికారులు నానా ఇబ్బదులు పడుతున్నారు.

- భవన నిర్మాణం కోసం ఎమ్మెల్యేతో శంకుస్థాపన చేశారు. నెల రోజులు దాటిన పనులు మాత్రం మొదలు పెట్టలేదు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో ఏ చిన్న పని చేసిన, వచ్చిన ఆదాయంలో పైసా ఖర్చు పెట్టాలన్న డైరెక్టర్లతో తీర్మానం చేయాల్సి ఉంది. డైరెక్టర్ల తీర్మానం చేయకుండానే ఉన్న నిధులను ఖర్చు చేయాలని భవన నిర్మాణానికి శ్రీకారం చూట్టారు. మెజార్టీ డైరెక్టర్లు సంతాకాలు చేయకపోవడంతో, తీర్మానం కాకపోవడంతో డైరెక్టర్ సంతకం కోసం అధికారులు బతిమిలాడుకోవాల్సిన పరిస్థితి నెలకోంది. నిధులు స్వాహా చేసేందుకే చాలని నిధులతో భవన నిర్మాణం పనులు చేపడుతున్నట్లు డైరెక్టర్లు ఆరోపిస్తున్నారు. శంకుస్థాపనతోనే భవన నిర్మాణం పనులు అగిపోయాయి. ఇదీ అల్లాదుర్గం భవన నిర్మాణం దుస్థితి.
- అల్లాదుర్గం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ద్వారా వరి ధాన్యం, జొన్నల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేశారు. మూడేళ్లుగా ధాన్యం కొనుగోలు ద్వారా పీఏసీఎస్‌కు ఆదాయం వచ్చింది. ఇందులో ప్రస్తుతం సుమారు రూ.12 లక్షలు నిల్వ ఉన్నాయి. మరో రూ. 15 లక్షల వరకు రావాల్సి ఉంది.
- పీఏసీఎస్ భవనం అద్దె భవనంలో కొనసాగుతోంది. ఈ భవనంతో సిబ్బంది, రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. పీఏసీఎస్‌లో ఉన్న నిధులతో సొంత భవనం నిర్మించాలని చైర్మన్ నిర్ణయించుకున్నారు.
- పీఏసీఎస్ భవన నిర్మానానికి జనవరి 30న అందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్‌తో శంకుస్థాపన చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు గడ్డపారతో పనులు మొదలు పెట్టకపోవడం గమనార్హం.
- అల్లాదుర్గం పీఏసీఎస్‌లో 13 మంది డైరెక్టర్లు ఉన్నారు. పనులు చేయాలంటే ఏడు మంది డైరెక్టర్ల సంతకాలు చేసి, తీర్మానం చేయాల్సి ఉంది. అయితే బీఆర్ఎస్ పార్టీకి ఏడుగురు ఉన్నా.. ఇందులో ఆరుగురు మాత్రమే సంతకాలు చేశారని, మరోకరు చేయక పోవడంతో నిధులు ఖర్చు చేయలేకపోగా పనులు చేపట్టడం లేదు. కొందరు డైరెక్టర్లు తీర్మానం కోసం సంతకాలు చేయాలంటే డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. భవన నిర్మాణం పనులు చేపడ్తారా, శంకుస్థాపనతోనే పనులు నిలిచిపోతాయోనని స్థానికుల్లో అయోమయం నెలకోంది.



శంకుస్థాపన చేసిన స్థలంలో ప్రారంభం కాని పీఏసీఎస్ భవన నిర్మాణ పనులు

### నిధులు సరిపోవు



పీఏసీఎస్ భవన నిర్మాణం చేపట్టేందుకు నిధులు సరిపోవు. చైర్మన్ నిధులు స్వాహ చేసేందుకు భవన నిర్మాణం అంటూ, సభ్యుల తీర్మానం లేకుండా శంకుస్థాపన చేయించారు. పీఏసీఎస్‌కు ఆదాయం ఎంత వస్తుంది. ఎంతెంత ఖర్చు పెడుతున్నారో డైరెక్టర్లకే చెప్పడం లేదు.

– రాధా, పీఏసీఎస్ డైరెక్టర్, అల్లాదుర్గం

### చైర్మన్ ఇష్టారాజ్యం



పీఏసీఎస్ చైర్మన్ ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నారు. సమావేశం నిర్వహించకున్న సభ్యులు హాజరు కాకున్న, ఇంటి వద్దకే వెళ్లి సంతకాలు చేయించుకుంటున్నారు. నిధుల దుర్వినియోగం కోసమే పనులు చేపడుతున్నారు. అప్పుల్లో ఉంటే పనులు ఏలా చేస్తారో అధికారులకే తెలియాలి.

– ప్రేమ్‌కుమార్, డైరెక్టర్, అల్లాదుర్గం

### త్వరలోనే పనులు చేపడుతాం



పీఏసీఎస్‌కు సొంత భవనం లేక ఇబ్బందులు పడుతున్నాం. సొంత భవనం నిర్మించేందుకు కృషి చేయాలనే పనులు చేపడుతున్నాం. నిధులు సరిపోకపోతే అంచలంచెలుగా అందరి సహకారంతోనే భవనం పూర్తి చేస్తాం.

– దుర్గారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ అల్లాదుర్గం

### నేడు గిరిజన గురుకులాల విద్యాసంస్థ ప్రవేశ పరీక్ష

నర్సాపూర్: గిరిజన గురుకుల ప్రతిభ కాలేజీలలో చేరేందుకు గిరిజన గురుకులాల విద్యాసంస్థ ప్రవేశ పరీక్ష ఈనెల 12న నిర్వహిస్తున్నదని గిరిజన గురుకులాల రీజనల్ కో ఆర్డినేటర్ సంపత్‌కుమార్ తెలిపారు. ప్రవేశ పరీక్ష ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 వరకు కొనసాగుతుందని ఆయన చెప్పారు. విద్యార్థులు 9 గంటల వరకు పరీక్ష కేంద్రం చేరుకోవాలని సూచించారు.

### 15 నుంచి ఇంటర్ పరీక్షలు

పెద్దశంకరంపేట(మెదక్): ఇంటర్ వార్షిక పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అవనీష్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక కళాశాలలో పరీక్షా కేంద్రం ఉంటుందని, దీని కోసం ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు ఉంటాయని, ఇందులో ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో 291, సెకండ్ ఇయర్‌లో 236 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారన్నారు. విద్యార్థులు అరగంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని ఆయన సూచించారు.

### బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం



నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

చేగుంట(తూప్రాన్): ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు చేశారని బీఆర్ఎస్ నాయకులు చేగుంట గాంధీ చౌరస్తా వద్ద బండిసంజయ్ దిష్టిబొమ్మను శనివారం దహనం చేశారు. కార్యక్రమంలో లక్ష్మణ్, జర్నల్‌సింగ్, రవి, వెంకట్, రాములు తదితరులు ఉన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీకి ఫిర్యాదు



ఎమ్మెల్సీకి ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

మెదక్ మున్సిపాలిటీ: పట్టణంలో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించి పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు శనివారం ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డిని కలిసి పట్టణ సమస్యలపై వినతిపత్రం అందజేశామని తెలిపారు. మున్సిపల్ దుకాణాల టెండర్ స్కాంగా మారిందని, దళిత సంఘాలను విడదీసి గ్రూపు రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంలో స్పందించి తగు చర్యలకు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. అలాగే పట్టణంలో ఏర్పాటు చేయాల్సిన వెనకబడిన వర్గాల మహనీయుల విగ్రహాలను ఎక్కడికక్కడే యథావిధిగా ఒప్పంద ప్రకారం పునఃప్రతిష్ఠించాలని కోరారు. మున్సిపల్ దుకాణాల బహిరంగ టెండర్ల వేలంపాటను అక్రమంగా ఆర్థిక ఒప్పందంలో భాగంగా నిలుపుదల చేశారని మండిపడ్డారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎస్సీ, బీసీ ఐక్య కార్యచరణ సమితి కన్వీనర్ నాయకులు బాలరాజ్, ప్రవీణ్, మహేశ్, ప్రభాకర్, మహేందర్, సునీల్, నవీన్, సుమన్, అనిల్, సుందర్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



రామాయంపేట(మెదక్): ఆర్థికసాయం అందిస్తున్న మున్సిపల్ చైర్మన్



తూప్రాన్: పట్టణంలో..

రామాయంపేట(మెదక్): మున్సిపాలిటీ పరిధిలోని రామాయంపేట తండాకు చెందిన గోపాల్ రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో మృతుడి కుటుంబ సభ్యులను శనివారం మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్ పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ఈమేరకు చైర్మన్‌తో పాటు సహకార సంఘం అధ్యక్షుడు బాదె చంద్రం, మున్సిపల్ కౌన్సిలర్ గజవాడ నాగరాజు, మల్యాల కిషన్ కూడా బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేశారు.

తూప్రాన్: పట్టణంలోని వ్యవసాయ సహకార సంఘంలో సబ్‌స్టాఫ్‌గా పనిచేసిన తాడేపు కృష్ణ అకాల మృతి చెందాడు. దీంతో మృతుడి భార్యకు రూ.86.260 చెక్కును సహకార సంఘం చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి శనివారం అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహిపాల్‌రెడ్డి, సహకార సంఘం వైస్ ప్రెసిడెంట్ దీపక్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కావేరిగారి భగవాన్‌రెడ్డి, డైరెక్టర్లు జావిద్ పాషా, వెంకట్ రెడ్డి, ఉమ్మర్, సంఘం సీఈఓ దినేష్, సిబ్బంది పాల్గొన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న పలువురికి చికిత్స కోసం జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా శనివారం ఆర్థికసాయం చేశారు. మండల పరిధిలోని బోజ్యా తండాకు చెందిన జగన్, బానోత్ శ్రీనివాస్ అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకొని వారిని పరామర్శించి, రూ. 5 వేల చొప్పున ఆర్థికసాయం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజు, బీఆర్ఎస్ నాయకులు ముద్దగాల రాజు, ఖాదీర్ ఉన్నారు.

## ఎంపీపీపై సస్పెన్షన్ ఎత్తివేయాలి

నర్సాపూర్: నర్సాపూర్ ఎంపీపీ అధ్యక్షురాలిగా కొనసాగిన గిరిజన మహిళ జ్యోతిపై సస్పెన్షన్‌ను ఎత్తి వేయాలని మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్ డిమాండ్ చేశారు. శనివారం నర్సాపూర్ చౌరస్తాలో సస్పెన్షన్ ఎత్తి వేయాలని గిరిజన సంఘాల ఆధ్వర్యంలో జ్యోతి సురేష్‌నాయక్ దంపతులు ఉదయం నుంచి సాయంత్రం వరకు రిలే నిరహార దీక్ష చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సంఘీభావం తెలిపారు. కాగా దీక్షకు రాములు నాయక్ సంఘీభావం ప్రకటించారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి మాట్లాడుతూ.. ఎంపీపీ అధ్యక్షురాలు జ్యోతిపై వేటును తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. అలాగే నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్, బీజేపీ నాయకులు దీక్షలో పాల్గొని జ్యోతికి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): నర్సాపూర్ ఎంపీపీ జ్యోతిపై అనర్హత వేటు వేసిన ప్రభుత్వం తమ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి కుట్రపూరిగతంగా కాంగ్రెస్‌కు చెందిన ఎంపీపీని పదవిలోంచి దించడానికి కుట్రచేయడం సిగ్గుచేటన్నారు. గిరిజన మహిళపై వేసిన అనర్హతవేటును వెంటనే రద్దు చేయాలని కోరారు. ఆయన వెంట ఎంపీటీసీ ప్రసాద్‌గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్‌గౌడ్ ఉన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, నాయకులు

### 'సమస్యలు లేకుండా చూస్తా'



అంగన్‌వాడీ ఆయాను సన్మానిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

కౌడిపల్లి(నర్సాపూర్): రాష్ట్ర ఉత్తమ అంగన్‌వాడీ ఆయాగా అవార్డు అందుకున్న కౌడిపల్లి నాల్గవ అంగన్‌వాడీ కేంద్రం ఆయా రజియాసుల్తానను శనివారం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కౌడిపల్లి గ్రామంలో ఎమ్మెల్యే నిధులతో రెండు అంగన్‌వాడీ కేంద్రాలను మంజూరు చేస్తానని చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో సమస్యలు లేకుండా చూస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ కౌడిపల్లి, శివ్వంపేట మండల సూపర్‌వైజర్లు శశికళ, సంతోష, నాయకులు నరేదర్ రెడ్డి పాల్గొన్నారు.

### మహిళలకు ఆర్థిక ప్రోత్సాహం



వడ్డీ పేపర్లు అందిస్తున్న నాయకులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): రాష్ట్ర ప్రభుత్వం 2019–20 సంవత్సరానికి సంబంధించిన మహిళా గ్రూపుల రుణాల వడ్డీని తిరిగి ఇచ్చేయడంతో, ఆ డబ్బుతో మహిళలను మరింత ప్రోత్సాహం లభిస్తుందని సర్పంచ్ గోపాల్ రెడ్డి అన్నారు. శనివారం చిలప్‌చెడ్ మండలంలోని చిట్కుల్ గ్రామానికి సంబంధించిన 43 మహిళా గ్రూపులకు తిరిగివచ్చిన వడ్డీ రూ. 15 లక్షల 72 వేలకు సంబంధించిన పేపర్లను, తదితర గ్రూపులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గోపాల్‌రెడ్డి ,ఎంపీటీసీ సుభాష్‌రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ రాంచంద్రారెడ్డి, ఉప సర్పంచ్ సుధాకర్, సీసీ వరలక్ష్మి, మహిళలు పాల్గొన్నారు.

### అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు



చెరువు శిఖంలో మట్టి తవ్వకాలు నిర్వహిస్తున్న దృశ్యం

శివ్వంపేట(నర్సాపూర్): ఎలాంటి అనుమతులు లేకుండా చెరువు శిఖం భూమిలో మట్టి తవ్వకాలు జరుపుతున్నారు. మండలంలోని చెండి గ్రామ పంచాయతీలోని లోతన్‌చెరువులో జేసీబీతో తవ్వకాలు జరుపుతూ ట్రాక్టర్ల ద్వారా బోజ్యా తండాలోని ఓ వ్యవసాయ క్షేత్రానికి తరలిస్తున్నారు. పంచాయతీ అవసరాల కోసం శిఖం భూముల్లో నుంచి మట్టి తవ్వకాలు చేస్తే అడ్డుకునే ఇరిగేషన్ సిబ్బంది ప్రస్తుతం ఇష్టరాజ్యంగా తవ్వకాలు జరుగుతున్నా.. ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని బోజ్యా తండా సర్పంచ్ రాజునాయక్ ఆరోపించారు. ఈ విషయం గురించి ఇరిగేషన్ ఏఈ సునీత దృష్టికి తీసుకెళ్లగా మట్టి తవ్వకాల గురించి నా దృష్టికి రాలేదని పరిశీలించి, చర్యలు తీసుకుంటానని చెప్పారు.

### వైభవంగా గంగమ్మ జాతర

వెల్దుర్తి(తూప్రాన్): మండల కేంద్రం మాసాయిపేటలో గంగమ్మ జాతర ఘనంగా జరుగుతోంది. ఉత్సవాల్లో భాగంగా శనివారం హకింపేట్ శివారు నుంచి ఆలయం వరకు గంగ పుత్ర సంఘం ఆధ్వర్యంలో జల పందిరి, బోనాలను ఊరేగించి అమ్మవారికి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఉత్సవాల్లో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, టీపీసీసీ సభ్యులు రాజిరెడ్డి వేర్వేరుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ మన్సూర్, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పైడి శ్రీధర్‌గుప్తా, స్టేషన్ శ్రీను, వేణుగోపాల్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, గంగపుత్రం సంఘం నేతలు పాల్గొన్నారు. అనంతరం 58 జీఓ ప్రకారం స్టేషన్ మాసాయిపేట గ్రామానికి చెందిన పలువురికి ఇళ్ల పట్టాల ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

## ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు



ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లిలోని ఆంజనేయస్వామి ఆలయంలో నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి శనివారం ప్రత్యేక పూజలు చేశారు. శనీశ్వరుడికి తైలాభిషేకం చేసి, మొక్కులు తీర్చుకున్నారు. కౌడిపల్లిలో ఎమ్మెల్యే సొంత నిధులతో ఆంజనేయస్వామి, శనీశ్వరాలయం నిర్మించి విగ్రహ ప్రతిష్ఠ చేశారు. మొదటి శనివారం కావడంతో ఆలయంలో గ్రామ పురోహితులు రాజేశ్వరశర్మ, సుమన్‌శర్మ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పూజలు నిర్వహించారు. అలాగే గణపతి పూజ, శివలింగాభిషేకం, ఆంజనేయస్వామికి చందనం అలంకరించారు. నవగ్రహాలకు పూజలు నిర్వహించి శనీశ్వరునికి తైలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ మంజుల, మాజీ ఎంపీపీ పద్మానర్సింహారెడ్డి, ఉపసర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ శివాంజనేయులు, నాయకులు శెట్టయ్య, సత్యనారాయణ, పురుషోత్తం, జగన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కొనసాగుతున్న కూర్మ నరసింహస్వామి ఉత్సవాలు



తూప్రాన్: స్వామివారిని దర్శించుకుంటున్న శివ్వంపేట ఎంపీపీ హరికృష్ణ

తూప్రాన్: పట్టణ సమీపంలోని పూరాతన ఆలయం కూర్మ నరసింహస్వామి ఆలయంలో కొనసాగుతున్న ఉత్సవాల్లో శివ్వంపేట ఎంపీపీ హరికృష్ణ పాల్గొని శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ఉదయం పంచామృత అభిషేకం, ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకం, చందనాలంకరణ, ఆకుపూజ, మహా నైవేద్యం, సుదర్శన హోమం నిర్వహించారు. ఈ వేడుకల్లో శివంపేట ఎంపీపీ హరికృష్ణ, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కృష్ణ, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, విద్యాసాగర్, పేర్ల లక్ష్మణ్, అంజయ్య, వెంకటేశం, ఉప్పల రమేశ్, అహోబిలం ప్రవీణ్ కుమార్, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రామాయంపేట(మెదక్): నార్సింగి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం ఆచరించారు. ఈ సందర్భంగా కుంకుమ పూజ, శిఖరపూజ, ఒగ్గు కథ నిర్వహించారు. భక్తులకు నిర్వాహకులు అన్ని రకాల వసతులు కల్పించారు.

## చట్టపరంగానే అధికారుల చర్యలు



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

నర్సాపూర్: నర్సాపూర్ ఎంపీపీ అధ్యక్షురాలుగా కొనసాగిన జ్యోతిసురేష్‌పై అధికారులు చట్టప్రకారం చర్యలు తీసుకున్నారని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జెడ్పీటీసీ బబియానాయక్, ఎంపీటీసీ సంధ్యారాణి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ... జ్యోతి తన పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రాలను పలు సందర్భాల్లో మూడు విధాలుగా అధికారులకు అందజేశారన్నారు. ఆమె తప్పుడు పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రాలు ఆయా సందర్భాల్లో ఇవ్వడంతో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని తెలిపారు. దీంతో ఆయన అధికారులతో కమిటీ వేసి విచారణ చేయించారన్నారు. అధికారుల విచారణలో జ్యోతి ఎన్నికల్లోచ కల్యాణలక్ష్మి పథకానికి మరోలా బర్త్ సర్టిఫికెల్లను అధికారులకు అందజేసినట్లు రుజువు కావడంతో అధికారులు ఆమెపై నిబంధనల మేరకు ఎంపీపీ అధ్యక్షురాలి, ఎంపీటీసీ పదవికి అనర్హురాలిగా ప్రకటించారని వారు వివరించారు. ఎమ్మెల్యే, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌లకు ఎలాంటి సంబంధం లేదని చంద్రాగౌడ్, బబియానాయక్, సంధ్యారాణి వెల్లడించారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు శేఖర్, నర్సింగ్‌రావు, రాజుయాదవ్, నయిమోద్దీన్, లక్ష్మి, నర్సింగ్‌రావు, రాములునాయక్, సామ్యానాయక్, జితేందర్‌రెడ్డి, భిక్షపతి, వెంకటేష్‌గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.